లోటుపాట్లు లేకుండా గ్రూప్-1

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ శశాంక

రంగారెడ్డి, అక్టోబర్ 18 (నమస్తే తెలంగాణ): గ్రూప్-1 మెయిన్స్ పరీక్షల నిర్వహణలో ఎ లాంటి పొరపాట్లు జరగకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా పని చేయాలని కలెక్టర్ శశాంక సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్ర వారం సమీకృత జిల్లా కార్యాలయాల భవనం లోని సమావేశ మందిరంలో కలెక్టర్ ఈ నెల 21నుంచి 27వరకు నిర్వహించే గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలకు సంబంధించి చేపట్టాల్సిన విధి విధానాలపై ఫ్లయింగ్ స్క్వాడ్స్, సిట్టింగ్ స్క్వాడ్స్, ఐడెంటిఫికేషన్ అధికారులు, శాఖా పరమైన అధికారులు, పరీక్షల నిర్వహణ పరి శీలకులకు శిక్షణ నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో గ్రూప్-1 మెయిన్స్ పరీక్షల నిర్వహణలో ఎలాం టి పొరపాట్లు జరగకుండా, జాగ్రత్తగా పరీక్ష నిర్వహించాలన్నారు.

రెండు రూట్లలో పరీక్షా కేంద్రాలు

జిల్లాలో గ్రూప్-1 మెయిన్స్ పరీక్ష నిర్వహ ణకు రెండు రూట్లు ఏర్పాటు చేశామని కలెక్టర్ అన్నారు. ఈ రెండు రూట్లలో 11 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని, 8,008 మంది అభ్యర్థులు పరీక్ష రాయనున్నట్లు తెలి పారు. పరీక్ష విధులు నిర్వహించే అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఎలాంటి సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పరీక్షా కేంద్రాలకు అభ్య ర్థులను మధ్యాహ్నం 12.30 నుంచి 1.30 గంటల వరకు అనుమతించాలని, తర్వాత వచ్చే వారిని అనుమతించరాదని తెలిపారు. కేంద్రాల్లోని ప్రతి తరగతి గదిలో డిజిటల్ పరి కరాలతో లేని గోడ గడియారం ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్ నుంచి సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తా మని తెలిపారు. వాటి పర్యవేక్షణ రాష్ట్ర కమి షన్ పరిధిలో ఉంటుందని తెలిపారు. పరీక్షలు జరిగే సమయంలో ఇన్విజిలేటర్లు, ఇతర సిబ్బంది కేంద్రాల్లోకి ఫోన్లు తీసుకురాకూడ దని తెలిపారు. నాలుగో తరగతి సిబ్బంది కూడా ఫోన్లు వినియోగించరాదని ఆయన సూచించారు.

- ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలి
- అధికారులకు సూచించిన కలెక్టర్ శశాంక

అన్ని ఏర్పాట్లు పూర్తి

పరీక్ష రాసే అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా విద్యుత్తు, టాయిలెట్స్, తాగునీరు ఉండేలా అన్ని ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. రూట్ అధికారులు తమ లొకేషన్లను ముందస్తుగానే మాసుకోవాలని, సంబంధిత శాఖ అధికారులు పరీక్షా కేంద్రాలను క్షేత్రస్థాయిలో వెళ్లి పర్యవేక్షించాలన్నారు. ఐడెంటిఫికేషన్ అధికా రులు అభ్యర్థి హాల్ టికెట్, ఫొటోను క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. చీఫ్ సూపరింటెండెంట్లు, ఇన్విజిలేటర్లు తమ విధు లను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. 40 మంది డిజే బుల్ చాలెంజ్ అభ్యర్థులను పరీక్ష రాయడానికి ఇబ్రహీంపట్నం సీవీ ఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో పబ్లిక్ సర్వీస్ కమిషన్ వెసులుబాటు కల్పించామన్నారు. పరీక్షా కేంద్రాలకు అభ్యర్థులు సకాలంలో చేరు కునేలా ఆయా రూట్లలో తగినన్ని బస్సులను నడపాలని ఆర్టీసీ అధి కారులకు సూచించారు. పోలీసు శాఖ తరపున విధులను బాధ్యతా యుతంగా నిర్వహించాలని పోలీసు నోడల్ అధికారులకు సూచిం చారు. సమావేశంలో అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్, జడ్పీ సీఈవో కృష్ణారెడ్డి, మైనార్టీ వెల్ఫేర్ అధికారి నవీన్ కుమార్, పోలీస్ నోడల్ అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

సమావేశానికి హాజరైన అధికారులు

చెరువుల సర్వే వేగవంతంగా పూర్తి చేయాలి

చెరువుల సర్వేను వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ శశాంక సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశ మందిరంలో కలెక్టర్ జిల్లాలోని చెరువుల సర్వే, ఎల్ఆర్ఎస్-2020 దరఖాస్తుల పరిశీలన వేగవంతంపై ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్లు, ఇరిగేషన్ అధికారులు, తహసీల్దార్ సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్షేత్ర స్థాయిలో రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు జాయింట్ సర్వే నిర్వహించి ఎఫ్టీఐలను, బఫర్ జోన్లను గుర్తిస్తూ సర్వే పూర్తి చేయాలని సూచించారు. క్షేత్ర స్థాయిలో పరిశీలించే సమయంలో ఆయా చెరువులకు సంబంధించిన మ్యాపులను తీసుకెళ్లాలన్నారు. ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా జిల్లాలోని చెరువుల ఆక్ర మణలు కాకుండా, రియల్టర్ల కబ్జాలకు గురికాకుండా ని వారణ చర్యలు చేపట్టాలన్నారు. పెండింగ్లో ఉన్న దరఖాస్తులను నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం పరిశీలించాలన్నారు. ఎల్ఆర్ఎస్ అప్లికేషన్ ప్రక్రియను సరళీకృతం చేయడానికి, క్రమబద్ధీకరించడానికి సీజీజీ ద్వారా పారదర్శక ఆన్లైన్ సాధనం రూపొందించాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్, జడ్పీ సీఈవో కృష్ణారెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి సురేశ్మోహన్, ఎస్టీసీ కుమారి, ఆర్డీవోలు, మున్సిపల్ కమి షనర్లు, తహసీల్దార్లు, ఇరిగేషన్ అధికారులు, ఎంపీడీవోలు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

డిసెంబర్ 9లోపు రైతులందరికీ రుణమాఫీ

- ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అభివృద్ధే ధ్యేయం
- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, స్పీకర్ ప్రసాద్ కుమార్
- మర్వల్లి మార్కెట్ కమిటీ పాలకవర్గ ప్రమాణ స్వీకారం

సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

మర్వల్లి, అక్టోబర్ 18: మిగిలిన రైతులందరికీ డిసెంబర్ 9లోపు పంట రుణాలు మాఫీ చేస్తా మని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు సురేశ్ యాదవ్ అధ్య క్షతన నిర్వహించిన నూతన మార్కెట్ పాలక వర్గ ప్రమాణస్వీకారంలో స్పీకర్ ప్రసాద్ కుమార్, శాసనమండలి చీఫ్ విప్ పట్నం మహేందర్రెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రైతు లకు రైతుభరోసా త్వరలో అందజేస్తామని హామీ ఇచ్చారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాను అన్ని విధాల అభివృద్ధి చేస్తామన్నారు. ట్రిపుల్ ఆర్ వస్తే వికారాబాద్ మరింత అభివృద్ధి చెందుతుందన్నారు.

కోల్డ్స్టోరేజీ ఏర్పాటుకు కృషి

స్పీకర్ ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ.. రైతు లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వారికి అవసరమైన సౌకర్యాలు కల్పించాలన్నారు. కోల్డ్స్టోరేజీ ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు.. ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తామని, కొత్త రేషన్ కార్డులు అంద జేస్తామని, మహిళలకు రూ.2500 అందిస్తా మన్నారు. మండల పరిధిలోని వివిధ గ్రామా లకు చెందిన 69 మంది లబ్ధిదారులకు కల్యా ణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను అందజే శారు.. నూతనంగా ప్రమాణస్వీకారం చేసిన మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్రెడ్డి, వైస్ చైర్మన్ మల్లేశ్ యాదవ్తో పాటు డైరెక్టర్లకు శుభాకాంక్షలు తెలిపారు. అంతకు ముందు అంబెడ్కర్ చౌరస్తా నుంచి ర్యాలీ నిర్వహిం చారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల హాస్ట ల్ను ప్రారంభించారు. లయన్స్ క్లబ్ ఆధ్వ ర్యంలో విద్యార్థులకు బుక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పరిగి, తాండూరు ఎమ్మెల్యేలు రామ్మోహన్రెడ్డి, మనోహర్ రెడ్డి, కలెక్టర్ ప్రతీక్ జైన్, ట్రైనీ కలెక్టర్ ఉమా హారతి, ఎస్పీ నారాయణ రెడ్డి, గ్రంథాలయ సంస్థ జిల్లా మాజీ చైర్మన్ కొండారెడ్డి, సీఏసీఎస్ చైర్మన్ ప్రవీణ్ రెడ్డి, వైస్ చైర్మన్ ఫసియుద్దీన్, సీనియర్ నాయకులు సుభాష్యాదవ్, రాములు యాదవ్, రామేశ్వర్, దివాకర్, కృష్ణారెడ్డి, నాగేశ్, రాచయ్య, ఎం.సురేశ్, కలీ మోద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ శాఖ మంత్రిని కలిసిన మార్కెట్ కమిటీ చైర్మన్లు

తాండూరు, అక్టోబర్ 18: రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్రావును శుక్ర వారం మర్వల్లిలో తాండూరు ఎమ్మెల్యే మనో హర్రెడ్డి ఆధ్వర్యంలో తాండూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పట్లోళ్ల బాల్రాజ్, బషీరాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మాధవరెడ్డి, కోట్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ అంజయ్యతో పాటు డైరెక్టర్లు కలిశారు. మార్కెట్ యార్డుల అభివృద్ధికి ప్రత్యేక నిధు లు కేటాయించాలని కోరారు.

ఆరు గ్రామాలు విలీనం!

- ప్రతిపాదనలు సిద్ధం చేసిన పరిగి మున్సిపల్ అధికారులు
- విలీనం తర్వాత వార్డుల పునర్విభజనకు ఏర్పాట్లు

పరిగి, అక్టోబర్ 18: పరిగి పురపాలక సం ఘం పరిధిలోకి కొత్తగా 6 గ్రామాలను తీసు కురావడానికి అధికారులు ప్రతిపాదనలు సి ద్ధం చేసి నివేదిక పంపారు. 2018 ఆగస్టు 2న పరిగిని మున్సిపాలిటీగా ఏర్పాటు చేస్తూ అప్పటి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అప్పటివరకు గ్రామ పంచాయతీగా కొనసా గిన పరిగి మున్సిపాలిటీగా ఏర్పడిన తర్వాత 15 వార్డు లు ఏర్పాటు చేశారు. ఈ మేరకు 2020 జనవరిలో మున్సిపాలిటీకి ఎన్నికలు జరిగాయి. పరిగి మున్సిపాలిటీ మొదటి చైర్మ న్గా ము కుంద అశోక్ ఎన్నికయ్యారు. 2025 జనవరిలో ప్రస్తుత పాలకవర్గ పదవీ కాలం ముగియనున్నది.

విలీనానికి కసరత్తు

మున్సిపాలిటీ ఏర్పడిన ఐదేండ్ల తర్వాత 5 కిలోమీటర్ల పరిధిలోని గ్రామాలను ఆయా గ్రామాల్లో గ్రామసభల తీర్మానం మేరకు పుర పాలక సంఘంలో విలీనం చేయవచ్చు. ప్ర స్తుతం గ్రామ పంచాయతీలకు పాలకవర్గాలు లేకపోవడంతో ప్రత్యేకాధికారులు, గ్రామ కా ర్యదర్శులు కొనసాగుతున్నారు. తదుపరి ఎ న్నికలు జరిగేలోపు పరిగికి 5 కిలోమీటర్ల లో పు ఉన్న గ్రామాలను పురపాలక సంఘంలో విలీనం చేసేందుకు కసరత్తు మొదలైంది. ప్ర స్తుతం పరిగి మున్సిపల్ పరిధిలో 15 వా ర్డులు ఉండగా 5,132 కుటుంబాలు ఉన్నా యి. 2011 జనాభా లెక్కల ప్రకారం పరిగి జనాభా 18,241 ఉండగా ప్రస్తుతం సుమా రు 30వేల మంది జనాభా ఉన్నట్లు అధికా రులు అంచనా వేస్తున్నారు. పరిగి మున్సిపా లిటీలో తాజా గణాంకాల ప్రకారం మొత్తం 18,241 మంది ఓటర్లుండగా వారిలో మొ త్తం పురుషులు 10,112 మంది, మహిళలు 9,953 మంది ఉన్నారు. కొత్తగా ఆరు గ్రామాల విలీనంతో ఓటర్ల సంఖ్య గణనీ యంగా పెరగనున్నది.

పరిగి మున్సిపల్ కార్యాలయం

పూర్తి వివరాలు పంపాలి

ఈ మేరకు 6 గ్రామాలను పరిగి మున్సి పాలిటీలో విలీనం చేసేందుకు సంబం ధించిన ప్రతిపాదన ప్రభుత్వానికి అందగా పూర్తి వివరాలు పంపాలని సీడీఎంఏ నుంచి అధికారులు పరిగి మున్సిపల్ అధికారులను కోరారు. ఆయా గ్రామాల్లో కుటుంబాలు, ఓటర్లు, విస్తీర్ణం, ఆయా గ్రామాల పరి ధిలో ఉన్న ప్రభుత్వ భూ ములు, ప్రతి సంవత్సరం ఇంటిపన్ను డిమాండ్ ఎంత అనే పూర్తిస్థాయి వివరా లు సిద్ధం చేశారు. ఈ వివరాలను కలెక్టర్ ద్వారా సీడీఎంఏకు పంపిస్తారు. అన్ని అనుకున్నట్లుగా ఈ గ్రామాల విలీనం జరిగితే అనంతరం మళ్లీ వార్డుల పున ర్విభజన చేయడం లేదా కొత్తగా చేరిన గ్రా మాల్లో వార్డులను ఏర్పాటు చేసి ఎన్నికలు నిర్వహిస్తారు.

ఐదు కిలో మీటర్ల పరిధిలో..

పరిగి మున్సిపల్కు 5 కిలోమీటర్ల పరిధిలో ఉన్న 6 గ్రామాలను మున్సిపల్లో విలీనం చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధమయ్యాయి. ఇప్పటికే ఇందుకు సంబంధించిన కసరత్తు ప్రారంభం కాగా సీడీఎంఏ నుంచి కోరిన సమాచారాన్ని కలెక్టర్ ద్వారా పంపించేం దుకు అధికారులు నివేదికను సిద్ధం చేశారు. పరిగి మున్సిపాలిటీకి 5 కిలోమీటర్ల పరి ధిలో ఉన్న నస్కల్, రుక్కుంపల్లి, సుల్తాన్ పూర్, సయ్యద్మల్కాపూర్, నజీరాబాద్, శాఖాపూర్లను మున్సిపాలిటీలో విలీనానికి ప్రతిపాదించారు. నస్కల్ గ్రామంలో 964 కుటుంబాలుండగా 2,606 మంది ఓటర్లు, నజీరాబాద్లో 388 కుటుంబాలుండగా 1,035 మంది ఓటర్లు, సుల్తాన్పూర్లో 585 కుటుంబాలుండగా 1,606 మంది ఓటర్లు, సయ్యద్మల్కాపూర్లో 327 కుటుంబాలుండగా 830 మంది ఓటర్లు, రుక్కుంపల్లిలో 198 కుటుంబాలుండగా 573 మంది ఓటర్లు ఉన్నారు. శాఖాపూ ర్లో నివాసాలు ఏమి లేకపోగా ఈ గ్రామ పరిధిలో భూములు ఉన్నాయి.

తప్పిపోయిన బాలుడు తల్లిదండ్రుల చెంతకు

దోమలో తప్పిపోయిన బాలున్ని తల్లిదండ్రులకు అప్పగిస్తున్న ఎస్కేసీవీ చిల్డ్రన్ ట్రస్టు సంస్థ ప్రతినిధులు

- మూడేండ్ల కిందట విజయవాడలో ప్రత్యక్షం
- చేరదీసి ఆశ్రయమిచ్చిన ఎస్కేసీవీ చిల్డ్రన్ ట్రస్ట్ సంస్థ ప్రతినిధులు

దోమ, అక్టోబర్ 18: మూడేండ్ల కిందట తప్పి పోయిన బాలుడు తల్లిదండ్రుల చెంతకు చే రాడు. అతడిని చేరదీసిన విజయవాడకు చెందిన ఎస్కేపీవీ చిల్డ్రన్ ట్రస్ట్ స్వచ్ఛంద సం స్థ ప్రతినిధులు శుక్రవారం దోమ గ్రామంలో తల్లిదండ్రులకు అప్పగిం చడంతో వారిని సర్పంచ్ల సంఘం దోమ మండల మాజీ అధ్యక్షుడు రాజిరెడ్డి అభినందించారు. దోమ గ్రామానికి చెందిన బొక్క బాబు, యాదమ్మ దంపతుల మధ్య మనస్పర్ధలు రావడంతో.. యాదమ్మ తన పదేండ్ల కుమారుడు భరత్కు మార్ అలియాస్ పవన్తో కలిసి మూడేండ్ల కిందట బతుకుదెరువు కోసం హైదరాబాద్ నగ రానికి వలసవెళ్లగా.. అక్కడ భరత్కు మార్ తప్పిపోయాడు. అయితే ఆమె పోలీసు లకు ఫిర్యాదు చేయలేదు. భరత్ హైదరా బాద్ నుంచి విజయవాడకెళ్లి రైల్వేస్టేషన్లో ఒంటరిగా కనిపించడంతో ఎస్కేసీవీ చిల్డ్రన్ ట్రస్ట్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు అతడిని చేరదీసి తమ ట్రస్ట్కు తీసుకెళ్లారు. కాగా పిల్ల లకు సంస్థ వారు కౌన్సెలింగ్ నిర్వహిస్తున్న క్రమంలో వారు తమ స్వగ్రామం, తల్లిదం డ్రుల పేర్లు చెప్పడంతో సంస్థ ప్రతినిధులు పోలీస్ శాఖ సహకారంతో పిల్లల వివరాలను వెరిపై చేశారు. శుక్రవారం సంస్థ ప్రతినిధులు దోమ గ్రామానికి చేరుకొని భరత్కుమార్ అలి యాస్ పవన్ను మాజీ సర్పంచ్ రాజిరెడ్డి, పోలీసుల ఆధ్వర్యంలో అతడి తల్లిదండ్రు లకు అప్పగించారు. కార్యక్రమంలో గ్రామ స్తులు పాల్గొన్నారు.

పకడ్బందీగా మాస్టర్ ప్లాన్

- డ్రోన్ కెమెరాల సాయంతో డిజిటల్ సర్వే
- అదనపు కలెక్టర్ సుధీర్
- మున్సిపల్ అత్యవసర సమావేశం

సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ సుధీర్

వికారాబాద్, అక్టోబర్ 18: డ్రోన్ కెమెరాల సహాయంతో పకడ్బందీగా చేయబోయే మా స్టర్ ప్లాన్ డిజిటల్ సర్వే భవిష్యత్తులో వికారాబాద్ మున్సిపల్ అభివృద్ధికి ఎంతో ఉపయోగపడుతుందని అద నపు కలెక్టర్ సుధీర్ అన్నా రు. సమస్యలు లేని మున్సి పాలిటీగా తీర్చిదిద్దడంలో ముఖ్య భూమిక పోషిస్తుందన్నారు. శుక్ర వారం చైర్పర్సన్ మంజుల అధ్యక్షతన మున్సిపల్ కౌన్సిల్ హాల్లో అత్యవసర స మావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కౌ న్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ సి బ్బందికి మాస్టర్ ప్లాన్ డిజిటల్ సర్వేపై అవ గాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి అద నపు కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లా డారు. డిజిటల్ సర్వేకు కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నా రు. మీ సహకారమే భవిష్యత్ తరాలకు మం చి భవిష్యత్తును ఇస్తుందన్నారు.

వికారాబాద్లో మొదటిసారి..

అనంతరం మున్సిపల్ చైర్పర్సన్ మంజుల మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వ అమృత్ 2.0 కింద వికారాబాద్ మున్సిపాలిటీలో మొదటి సారి డ్రోన్ కెమెరాల సహాయంతో డిజిటల్ సర్వే చేసి మాస్టర్ ప్లాన్ రూపొందించడం సంతోషంగా ఉందన్నారు. ఈ మాస్టర్ ప్లాన్ తో మున్సిపల్ పరిధిలో ఎక్కడ ఏమీ ఉన్నా యో మొత్తం డిజిటలైజ్ చేయడంతో పాటు భవిష్యత్తు తరాలకు ఎలాంటి సమస్యలు లేని మాస్టర్ ప్లాన్ అందించనున్నట్లు తెలిపారు. ఆయా వార్డుల్లో సర్వే చేయడానికి వచ్చిన డీటీసీపీ అధికారులకు మున్సిపల్ కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు ప్రతి ఒక్కరూ సహకరిం చాలని కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు, కో ఆప్షన్స్ సభ్యులు, ఇన్చార్జి కమిషనర్ రాకే శ్రెడ్డి, డీటీసీపీ అధికారులు, మున్సిపల్ అధి కారులు, సిబ్బంది పాల్గొన్నారు.

సిటీ పోలీసింగ్‌లో ఎస్బీ విభాగం కీలకం

నిరంతరం అప్రమత్తంగా ఉండండి
క్షేత్ర స్థాయిలో సమాచారం సేకరించండి
కొత్త వారి విషయంలో నిఘాను పటిష్టం చేయండి
సిటీ పోలీస్ స్పెషల్ బ్రాంచ్ అధికారులతో సీపీ సీవీ ఆనంద్ సమీక్ష

సిటీబ్యూరో, అక్టోబర్ 18 (నమస్తే తెలంగాణ): సిటీ పోలీసింగ్లో స్పెషల్ బ్రాంచ్ (ఎస్బీ) ఒక పిల్లర్ లాంటిదని, నిరంతరం అప్రమ త్తంగా ఉండాలని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీపీ ఆనంద్ సూచిం చారు. ఇటీవల సికింద్రాబాద్లో వెలుగుచూసిన ఘటనల నేపథ్యంలో శుక్రవారం నగర ఎస్బీ విభాగంతో సీపీ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ సీవీ మాట్లాడుతూ.. నగర పోలీస్ శాఖలో నిఘా విభాగం (ఎస్బీ) ఎంతో కీలకమైందన్నారు. స్థానిక కాలనీలు, బస్తీల నాయకులు, స్థానిక ప్రజలు, పెద్దలు, రాజకీయ నాయకులు ఇలా అన్ని వర్గాలతో నిరంతరం సంబంధాలు కలిగి ఉండి, క్షేత్ర స్థాయిలో జరిగే సమాచారాన్ని ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ ఉన్నతాధికారులకు చేర వేయాలని సూచించారు. ఎస్బీ అధికారులు తమకు వచ్చే సమాచారం ఎక్కడి నుంచి వస్తుందనే విషయాన్ని బహిర్గతం చేయవద్దని, అలా చేస్తే తమ సోర్సు పోతుందనే విషయాన్ని గుర్తు పెట్టుకోవాలన్నారు. స్పెషల్ బ్రాంచిలో విధులు అంటే కొందరు పనిష్మెంట్ పోస్టింగ్ అనే భావనతో ఉంటారని, అలా ఎవరు కూడా అనుకోవద్దని సూచించారు. ఇక్కడ పనిచేసినంత కాలం అంకితభావంతో పనిచేస్తే ఎంతో అను భవం వస్తుందని, అది భవిష్యత్తులో ఎంతగానో ఉపయోగపడుతుం దన్నారు. బయట నుంచి కొత్తగా వచ్చే వారిపై నిరంతరం నిఘా అవ సరమని, ఎక్కడైనా కొత్త వ్యక్తులు అనుమానాస్పదంగా ఉన్నా, కొత్త వారు వచ్చినా, వారికి సంబంధించిన హోటల్స్, బస్తీ, కాలనీ వాసుల నుంచి సమాచారం వచ్చే విధంగా సోర్స్ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. హైదరాబాద్కు వివిధ ప్రాంతాల నుంచి వివిధ పనుల నిమిత్తం రోజు వచ్చిపోయే వారు చాలా మంది ఉంటారని, అలాంటి వారిపై నిఘా ఉండాలన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చి ఇక్కడ సభలు, సమావేశాలు, తరగతులు ఏర్పాటు చేసే వారి విషయంలో నిరంతరం సమాచారం సేకరించాలన్నారు. హైదరాబాద్ సిటీ పోలీస్ సమర్థవంతంగా పనిచేయడంలో స్పెషల్ బ్రాంచ్ అధికారులు, సిబ్బంది అత్యంత కీలకమనే విషయాన్ని ఎప్పుడు మర్చిపోవద్దని సీపీ అన్నారు. ఇక నుంచి మరింత అప్రమత్తంగా ఉంటూ ప్రజలతో మమే కమై సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తూ సమాచారం సేకరించే విధంగా పనిచేయాలని సిబ్బందికి దిశా నిర్దేశం చేశారు. పాస్పోర్టు వెరి ఫికేషన్ విషయంలోనూ ఎలాంటి అవినీతికి పాల్పడవద్దని సూచిం చారు. నిష్పక్షపాతంగా వ్యవహరిస్తూ పనిచేయాలని, ఎలాంటి పరిస్థి తుల్లోనూ 'ట్రూత్ ఎనీ కాస్ట్' అనే విధంగా పనిచేయాలని సూచిం చారు. ఈ సమావేశంలో ఎస్బీ డీసీపీ ఎస్.చైతన్యకుమార్ ఏడు జోన్ల సిబ్బంది పాల్గొన్నారు.

మాచన్‌పల్లి చెరువుకు కొత్త శోభ

- అమెజాన్ వెబ్ సర్వీసెస్ ఆధ్వర్యంలో పునరుద్ధరణ
- టీఎస్ఐఐసీ వైస్ చైర్మన్, ఎండీ, ఈడీ విష్ణువర్ధన్‌రెడ్డి
- అంగన్‌వాడీ కేంద్రం పునర్నిర్మాణం, సోలార్ స్ట్రీట్ లైట్లు ఏర్పాటు

సమావేశంలో మాట్లాడుతున్న టీఎస్ఐఐసీ వైస్ చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి

షాబాద్, అక్టోబర్ 18: మండల పరిధిలోని మాచన్పల్లి చెరువుకు కొత్త శోభ సంతరించు కున్నదని తెలంగాణ స్టేట్ ఇండస్ట్రియల్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ (టీఎస్ఐఐసీ) వైస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్, ఎగ్జిక్యూటివ్ డైరె క్టర్ విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం అమె జాన్ వెబ్ సర్వీస్ ఆధ్వర్యంలో షాబాద్ మం డల పరిధిలోని మాచన్పల్లిలో పునరుద్ధరిం చిన చెరువును ఆయన ప్రారంభించారు. అనంతరం అంగన్వాడీ కేంద్రాన్ని పునర్ని ర్మించారు. గ్రామంలో సోలార్ స్ట్రీట్ లైట్లను ఏర్పాటు చేశారు. ఈ ప్రాజెక్టులు అమెజాన్ వెబ్ సర్వీసెస్ ఇన్కమ్యూనిటీస్ కార్యక్ర మంలో భాగంగా సెర్చ్ మద్దతుతో చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కార్పొరేట్లు, పరిశ్రమల నాయకులు లోకల్ కమ్యూనిటీల్లో కీలక పాత్ర పోషిస్తున్నారని చెప్పారు. ఉద్యోగాల సృష్టి, ఆదాయం పెంచ డం ద్వారా ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయ డంతో పాటు సమాజ అభ్యున్నతిలో పాల్గొం టున్నారని తెలిపారు. నిరంతర కృషితో తెలం గాణలో జీవన ప్రమాణాలను మెరుగుపరచ డంలో అమెజాన్ వెబ్ సర్వీసెస్ చేస్తున్న కృషి ప్రశంసనీయమన్నారు. ఈ కార్యక్రమాలు గ్రా మంలోని అన్ని వర్గాలకు గొప్పగా లబ్ధి చేకూ రుతుందన్న విశ్వాసం ఉందన్నారు.

నీటి సామర్థ్యం పెంచేందుకు..

అనంతరం అమెజాన్ వెబ్సర్వీసెస్ ఆసియా పసిఫిక్, మధ్య ప్రాచ్యం, ఆఫ్రికా డేటా సెం టర్ ఆపరేషన్స్ డైరెక్టర్ సాజీ పీకే మాట్లాడు తూ... మాచన్పల్లి గ్రామంలో ఉన్న 65 ఎక రాల చెరువు కొన్నేండ్లుగా పాడుబడి ఉంద న్నారు. దీని సామర్థ్యం తగ్గిపోయి, చెత్తాచె దారం, కలుపు మొక్కలతో నిండిపోయింద న్నారు. నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచడానికి చెత్తను తొలగించామని తెలిపారు. ఈ పనుల తో చెరువులో నీటిమట్టం పెరుగనున్నదన్నా రు. ఎండాకాలంలో పశువులకు నీరు అందు బాటులో ఉంటుందని చెప్పారు. చెరువు పరి సర ప్రాంతాన్ని అందంగా తీర్చిదిద్దినట్లు తెలి పారు. కట్టమైసమ్మ ఆలయ సమీపంలో సుం దరీకరణ పనులు చేపట్టినట్లు వివరించారు. దీంతో ప్రజలకు మెరుగైన ప్రదేశాన్ని అందిం చడంతో పాటు ఈ ప్రాంత సంస్కృతి ప్రా ముఖ్యతను కాపాడుతుందని చెప్పారు. గ్రా మంలో పూర్వం ఉన్న ప్రాథమిక పాఠశాల భవనాన్ని పునర్నిర్మించి కొత్త అంగన్వాడీ కేం ద్రాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. పిల్లల అ భ్యాసాన్ని ప్రోత్సహించేందుకు ఈ కేంద్రం లోని గోడలపై రంగు రంగుల చిత్రాలు, కా ర్టూన్లు వేశామని చెప్పారు. పరిశుభ్రమైన తా గునీటిని అందించేందుకు రెండు నీటి శుద్ధీక రణ వ్యవస్థలను ఏర్పాటు చేశామన్నారు. మా చన్పల్లితో పాటు గిరిజన తండాలో సైతం తా గునీటి శుద్ధీకరణ వ్యవస్థలను ఏర్పాటు చేశా న్నారు. గ్రామంలో 30 సోలార్ లైట్లు ఏర్పా టు చేయడంతో పాటు, గ్రంథాలయం ఏర్పా టుకు చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో అమెజాన్ వెబ్ సర్వీ సెస్ ఇండియా లీడ్-డేటా సెంటర్ ఆపరేషన్స్ ఆదిత్యా చౌదరి, మాజీ సర్పంచ్ మహేందర్ రెడ్డి, నాయకులు గోపాల్నాయక్, రాంరెడ్డి, చ ర్ల జైపాల్, కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

ట్రై పోలీసు కమిషనరేట్ల పరిధిలో.. ఈ నెల 21నుంచి 27వరకు 163సెక్షన్

గ్రూప్-1పరీక్షా కేంద్రాల చుట్టూ జిరాక్స్ సెంటర్లు బంద్

సిటీబ్యూరో, అక్టోబర్ 18 (నమస్తే తెలంగాణ): గ్రూప్-1 పరీక్షల నేపథ్యంలో ఈ నెల 21నుంచి 27వరకు హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ పోలీసు కమిషనరేట్ల పరిధిలో 163 బీఎన్ఎస్ఎస్ (144 సెక్షన్)స